పాలకుర్తి
# వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED
విలేకరులు కావలెను
పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745

సంపుటి : 01 | సంచిక : 323 | వరంగల్ | శనివారం, 03 అక్టోబర్ 2026 | పేజీలు : 02

# గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులు





**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మాగాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, దేశభక్తి, నిజాయితీ వంటి మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో మహాత్మాగాంధీ చేసిన సేవలు, స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణంలో లాల్ బహదూర్ శాస్త్రి అందించిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మహిళ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు సామాజిక, ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జనగాం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత పట్టణంలోని చౌరస్తా నుంచి జర్నలిస్టులు ర్యాలీగా తరలి వెళ్లి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ల జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు ఇస్తూ వృత్తి పరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగల భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పార్నంది వెంకటస్వామి, జిల్లా మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సంతోష్, శ్రీబాష్యం శేషాద్రి, కొత్తపల్లి కిరణ్, కన్న పర్శరాములు, కెమిడి ఉపేందర్, గణేష్, రాణా ప్రతాప్, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, సోమేష్, బాస్కర్, సాగర్, మధు పాల్గొన్నారు.

# డీసీసీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘన నివాళులు







**పాలకుర్తి వాణి, జనగామ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి* సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్, పీసీసీ సభ్యులు మరియు యాదగిరిగుట్ట దేవాలయ కమిటీ సభ్యులు డా. లక్ష్మీనారాయణ నాయక్, మున్సిపాలిటీ చైర్మన్ బాలమణి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి , సుధాకర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, ప్రజాసేవ మార్గాలు నేటికీ దేశానికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. గాంధీ మార్గంలో బీజేపీ లాంటి పార్టీ నుండి ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె అన్నారు. అధికారం కోసం ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు ప్రశ్నించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం, గ్రామ స్వరాజ్యం, ప్రజల సంక్షేమం సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను కాపాడుకోవడమే నేటి తరానికి గాంధీజీకి అందించగల గొప్ప నివాళి అని పేర్కొన్నారు. సత్యం, అహింస, ప్రజాసేవ అనే గాంధీజీ మార్గంలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు జనగామ జిల్లా ప్రజల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తామని డీసీసీ అధ్యక్షురాలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి, డీసీసీ అధికారప్రతినిధి డాక్టర్ నరేందర్ పవార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాయ మల్లేష్, ఎస్సీ విభాగం చైర్మన్ మల్లేష్ మహారాజ్, మైనారిటీ విభాగం చైర్మన్ మాజీద్ అప్సర్, బీసీ విభాగం అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా RTA మెంబెర్ అభి గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఇందిర, మున్ని, యూత్ కాంగ్రెస్ ఆసిఫ్, అలీమ్ భాయ్, శ్రీనివాస్, రాంచందర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అహింసే గాంధీ ఆయుధం.. శాంతి తన మార్గం

- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్
- పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ
- పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసే ఆయుధంగా గడగడలాడించిన మహాత్ముడు మహాత్మా గాంధీ అని పాలకుర్తి మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకు వచ్చిన ఘనత మహాత్మా గాంధీకి దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని శాంతియుత మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. మహాత్మా గాంధీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, వీరమనేని యాకంతారావు, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్,పార్టీ మండల ఉపాధ్యక్షులు మారం శ్రీనివాస్,సేవాదళ్ రాష్ట్ర నాయకుడు గుగ్గిళ్ళ ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్, వార్డు సభ్యుడు కామారపు సునీల్, సలేంద్ర సంపత్, ఓబీసీ జిల్లా ప్రధానకార్యదర్శి నారగొని ఎల్లయ్య, బిసి, ఎస్ టీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్, లావుడ్య భాస్కర్ నీరటి చంద్రయ్య, రవి, నాయకులు పాల్గొన్నారు.



# 11న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా సదస్సు

## కరపత్రాన్ని ఆవిష్కరించిన వ్యవస్థాపక అధ్యక్షులు చిరంజీవులు

**పాలకుర్తి వాణి, జనగామ :** బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న బీసీ కుల గణన రాజ్యాధికార సాధన అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సులో వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు కోరారు. స్థానిక కెమిస్ట్రీ భవన్ లో నిర్వహించే ఈ సభలో బీసీల సామాజి,క ఆర్థిక, విద్య, రాజకీయ హక్కులకు చట్టబద్ధమైన ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించాలని పాలకవర్గాలను డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రూపొందించిన కరపత్రాన్ని శుక్రవారం ఆయన కెమిస్ట్రీ భవన్ ముందు ఫోరం నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే వీరస్వామి, చిన్న శ్రీకాంత్, లింగేష్ యాదవ్, ఫోరం జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు గద్దె అనిల్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు రంగు రాజశేఖర గౌడ్, ప్రధాన కార్యదర్శి మారగోని సిద్దయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జాతిపితకు నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గాంధీ జయంతిని పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల,గ్రామ నాయకులు ఉన్నారు.



# మహాత్మా గాంధీకి ఘన నివాళులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అలకుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి డిటి దేవనాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.





## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, జనగామ జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్, జనగామ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, కోశాధికారి వనమాల శ్రీనివాస్,అదనపు కార్యదర్శి పబ్బ సంతోష్,రాష్ట్ర నాయకులు మాధంశెట్టి వెంకన్న, బోనగిరి సాగర్,జిల్లా నాయకులు చిదర జగదీశ్, తమ్మి క్రిషమూర్తి, బజ్జూరి వేణుగోపాల్,బోనగిరి కృష్ణమూర్తి, మారం శ్రీనివాస్, నంగునూరి రవీందర్,అల్లాడి వెంకటేశ్వర్లు, రాపాక రమేష్, బొగ్గారపు నాగరాజు,గట్టు బాలనరసయ్య,చారగొండ్ల రవి కుమార్, గజ్జి రాజు,ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, వాసవి సేవాదళ్ సభ్యులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

# 11న బీసీ ఇంటలెక్చువల్ సదస్సు



**పాలకుర్తి వాణి , జనగామ :** బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు జనగామ పర్యటించారు. తొలుత గణేష్ టౌన్షిప్ లోని సీనియర్ జర్నలిస్టు మారగోని సిద్దయ్య గౌడ్ స్వగృహంలో అక్టోబర్ 11న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే బీసీ ఇంటలెక్చువల్ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. అనంతరం శాలువాతో సత్కరించారు. రంగు రాజశేఖర గౌడ్, గద్ద అనిల్ కుమార్ గౌడ్, ఉన్నారు.

# పోరాటయోధుడు నల్లా నరసింహులు

## మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, విప్లవ సింహం నల్ల నరసింహులు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. నల్లా నరసింహులు శతజయంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో నల్ల నర్సింహులు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. నల్లా నరసింహులు ప్రజల కోసం పోరాడిన ధైర్యవంతమైన పోరాటయోధుడు అన్నారు.జనగామ ప్రాంత ప్రజా ఉద్యమ చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్నగౌడ్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు గౌడ్, మాచర్ల సారయ్య, నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341